క్లుప్తంగా

సచివాలయ కన్వీనర్‌కు ఎమ్మెల్యే పరామర్శ



కనకరాజును పరామర్శిస్తున్న కిరణ్‌కుమార్ తదితరులు

ఎచ్చెర్ల: లావేరు మండలం గుమ్మడాం గ్రామానికి చెందిన సచివాలయం కన్వీనర్ నాగం కనకరాజు చేతికి గాయమైంది. ఈ విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం గుమ్మడాం గ్రామానికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట లావేరు ఎంపీటీసీ సభ్యుల సంఘం అధ్యక్షులు జగ్గురోతు తవిటినాయుడు, గుమ్మడాం పంచాయతీ నాయకుడు దురగాసి ధర్మారావు, ముప్పిడి అమర్నాథ్, నాగం వెంకటరమణ, యాలాల సిమ్మారావు, వాళ్లె సూర్యనారాయణ, రౌతు గోవింద ఉన్నారు.

సర్వీసురోడ్డుపై మురుగు నీటి ప్రవాహం!



సర్వీసు రోడ్డుపై పారుతున్న మురుగునీరు

ఎచ్చెర్ల: కుశాలపురం పంచాయతీ పారిశ్రామిక ప్రాంతం వద్ద సర్వీసు రహదారిపై నిత్యం మురుగునీరు ప్రవహిస్తోంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ పారిశ్రామిక ప్రాంతంలో వాడుకనీరు బయటకు పోయేందుకు కాలువ మార్గం లేక పోవటంతో నేరుగా సర్వీసు రోడ్డుపైకి వచ్చి చేరుతోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

కొత్త పింఛన్ల పంపిణీ



పింఛన్లు అందజేస్తున్న కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: ప్రభుత్వం అర్హులకు అందిస్తున్న పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం బుడతవలస గ్రామంలో పలువురికి మంజూరైన పింఛన్లను మంగళవారం పంపిణీ చేశారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల నియోజకవర్గ పాస్టర్స్ మినిస్ట్రీ వెల్ఫేర్ కార్యవర్గం ఎన్నికైంది. కొయ్యాంలో మంగళవారం ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. అధ్యక్షుడుగా ఆర్.ఛండీశ్వర రావు, ఉపాధ్యక్షుడుగా ఇమ్మాన్యుయల్, కార్యదర్శిగా ఎలియా, సహాయ కార్యదర్శిగా విజయ భాస్కర్‌రావు, కోశాధికారిగా సీమోను, గౌరవ అధ్యక్షులుగా ప్రకాశరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోడ్డు పనులు ప్రాంభం



భూమి పూజ చేస్తున్న చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారి నుంచి మండల కాంప్లెక్స్ వరకు ల రూ. 20 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ నిధులతో నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంగా కారణంగా రోడ్డు పనులు నిలిచి పోయినట్టు పేర్కొన్నారు. రోడ్డు, డ్రైన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండ రవి, సత్తారు గోపి, అలుపన అప్పలస్వామి, నేతింటి సత్యానారాయణ ఉన్నారు.

విశ్రాంతి భవనం నిర్మాణానికి శంకుస్థాపన

వజ్రపుకొత్తూరు: పూండిలో ప్రయాణికుల విశ్రాంతి భవనం నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో భవనాన్ని నిర్మించనున్నట్టు చెప్పారు. భవన నిర్మాణం అనంతరం పైభాగంలో ప్రజా పోలీస్ స్టేషన్ నిర్మించనున్నట్టు వెల్లడించారు. ఈ ప్రాంత ప్రజల రక్షణ కోసం ఈ భవనం నిర్మిస్తామని వివరించారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



కార్యకర్తలతో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

• ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం బుడతవలస గ్రామంలో కిరణ్ అన్న ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీలోని కార్యకర్తలను నేరుగా వాళ్ల గ్రామంలోనే కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తలను పేరు పేరున పిలిచి వారితో ఆత్మీయంగా మాట్లాడారు. కార్యకర్తలు ఇక్కడ ఉండే సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో లావేరు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దన్నాన రాజీనాయుడు, పంచాయతీ సర్పంచ్ రౌతు సురేంద్ర, పార్టీ నాయకులు రౌతు చిరంజీవి, రేవళ్ల నాగేశ్వరరావు, కరిమజ్జి ప్రతాప్, రౌతు పెంటంనాయుడు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలపై పక్కాగా సర్వే

• డీఎల్‌డీవో వాసుదేవరావు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌డీవో వాసుదేవరావు



జి.సిగడాం: మాట్లాడుతున్న ఎంపీడీవో నిశ్చెల

రణస్థలం: పాఠశాలలకు వెళ్లకుండా బడిబయట ఉన్న పిల్లలపై పూర్తి స్థాయిలో సర్వే చేయాలని డీఎల్‌డీవో వాసుదేవరావు అన్నారు. స్థానిక ఎంఈవో కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్‌పీలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో మానేసిన పిల్లలు ఏం చేస్తున్నారు, ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్నారా, లేక చదువు మానేసి పనులు చేసుకుంటున్నారేది స్పష్టమైన నివేదిక సిద్ధం చేయాలన్నారు. ఆరు నుంచి 19 మధ్య ఉన్న పిల్లల వివరాలు సక్రమంగా ఉండాలన్నారు. ఒక వేళ మరో పాఠశాలలో చదివితే పక్కాగా చైల్డ్ ఇన్ఫోలో వివరాలు నమోదు చేయించాలన్నారు. అప్పుడే ఆ పిల్లలకు అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలు వర్తిస్తాయని చెప్పారు. ఎంఈవో ఎ.త్రినాథరావు మాట్లాడుతూ.. మండలంలో బడిబయట పిల్లలు 962 మంది ఉండేవారని.. ప్రస్తుతం 161 మంది మాత్రమే ఉన్నారన్నారు. తొలుత మండలంలోని పలు మీసేవా కేంద్రాలు పరిశీలించి ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ సేవలకు సంబంధించి వసూలు చేసే ధరలతో బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి, మండల పరిషత్ ఏవో ధనుంజయరావు, సీఆర్‌పీలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

జి.సిగడాం: గ్రామాల్లో బడిఈడు పిల్లలను గుర్తించి వారు పాఠశాలకు వెళ్తున్నదీ.. లేనిది సర్వే చేపట్టాలని ఎంపీడీవో కె.నిశ్చెల సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎంఈవోలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు ఎంఎస్ కో–ఆర్డినేటర్ కెంబూరి చిన్న సూరి ఉన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన



రామలక్ష్మణ కూడలి వద్ద జైత్ర పేరిట అవగాహన కల్పిస్తున్న జేసీఐ సన్‌రైజర్స్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: జైత్ర పేరిట జేసీఐ శ్రీకాకుళం సన్ రైజర్స్ నిర్వహిస్తున్న వారోత్సవాలు మంగవారంతో మూడో రోజుకు చేరుకున్నాయి. నగరంలోని వైఎస్సార్ కూడలి, డే అండ్ నైట్ కూడలి వద్ద, సూర్య మహల్ జంక్షన్ దగ్గర జేసీఐ శ్రీకాకుళం సన్ రైజర్స్ ఆధ్వర్యంలో యూజ్ బ్రైన్–నాట్ హారన్ పేరిట చైతన్య కార్యక్రమం నిర్వహించారు. రోడ్ సేఫ్టీకి సంబంధించి అవగాహన కల్పించారు. హొటల్స్, కాలేజీల దగ్గర సైన్ బోర్డ్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం నగరంలోని బస్సు షెల్టర్లను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జేసీఐ సన్‌రైజర్స్ ప్రెసిడెంట్ డాక్టర్ వినోద్ కుమార్, ప్రాజెక్టు చైర్‌పర్సన్ శిరీష, చైర్మన్ ప్రవీణ్, ట్రెజరర్ ఎస్.ప్రవీణ్, జగదీశ్, శ్రీనివాస్, వెంకటేశ్, దామోదర్, గైనకాలజిస్ట్ మదనిక పోల తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా మార్కండేయ కోనేరు



వివరాలు నమోదు చేస్తున్న డాక్టర్ లీల

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో అమృత్ సరోవర్ పథకంలో భాగంగా అభివృద్ధి చేస్తున్న మార్కండేయ కోనేరును ఆదర్శంగా తీర్చిద్దినున్నట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ సలహా మండలి సభ్యురాలు డాక్టర్ లీల అన్నారు. మార్కండేయ కోనేరును ఆమె మంగళవారం పరిశీలించారు. నిర్వహించిన పనులు, చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించారు. చెరువు అభివృద్ధికి రూ. 10 లక్షలు మంజూరు కాగా ఇందులో రూ. 9.50 లక్షలు ఖర్చు చేసినట్టు అధికారులు వెల్లడించారు. చెరువు గట్టుపై సిమ్మెంటు రోడ్డు, చెరువులో మెట్లు, చెరువు చుట్టు మెట్ల నిర్మాణం, ప్లానిటేషన్, పిల్లలు ఆడుకనేలా ఆటవస్తువుల ఏర్పాటుపై సమీక్షించారు. చెరువును ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలంటే మరో రూ. 40 లక్షలు అవసరమని గుర్తించారు. ఈ మేరకు నిధులు మంజూరుకు సిఫార్సు చేయనున్నట్లు సలహా మండలి సభ్యురాలు లీల చెప్పారు. ఉపాధి హామీ పథకం ఏపీవో శోభాదేవి, సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు మాడుగుల జగదీష్ పాల్గొన్నారు.

అటవీ హక్కుల చట్టం అమలు చేయాలి



మాట్లాడుతున్న న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకుడు చిట్టిపాటి వేంకటేశ్వర్లు

పలాస: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సి.పి.ఐ. ఎం.ఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వేంకటేశ్వర్లు కోరారు. కాశీబుగ్గలోని ఓ కల్యాణ మండపంలో కుమారన్న 25వ వర్ధంతి సందర్భంగా వర్తమాన రాజకీయాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో చిట్టిపాటి మాట్లాడుతూ రూ.2700 కోట్లు ఖర్చుపెట్టి జి–20 సమావేశాలు నిర్వహించారని, మూడో ప్రపంచ దేశాల అభివృద్ధి కోసం ఎటువంటి తీర్మానాలు చేయలేదని దుయ్యబట్టారు.కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు భీమారావు, వంకల పాపయ్య, కూర్మారావు, ఐ.ఎఫ్.టి.యు.నాయకుడు జుత్తు వీరాస్వామి, అరుణోదయ నాయకులు భీమశంకర్, రామారావు, సోమేశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు బదకల ఈశ్వరమ్మ, పి.డి.ఎస్.యు.నాయకుడు ఎం.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కౌన్సిలర్‌కి మత్స్యకార పింఛన్

ఇచ్ఛాపురం: టీడీపీకి చెందిన ఓ కౌన్సిలర్‌కు మత్స్యకార పింఛన్ మంజూరైంది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పడానికి దీన్ని ఉదాహరణగా చెప్పవచ్చు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి ఐదో వార్డు కౌన్సిలర్‌గా కండ్రవీధికి చెందిన ఐన నారాయణ బెహరా వ్యవహరిస్తున్నారు. ఈయనకు మత్స్యకార పింఛన్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. పింఛన్ మొత్తాన్ని ఆయనకు మంగళవారం అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కిరణ్‌బెహరా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



నారాయణ బెహరాకి పింఛన్ అందజేస్తున్న సచివాలయ సిబ్బంది

15న ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

శ్రీకాకుళం కల్చరల్: ఈ నెల 15న నగరంలోని మంగువారితోటలో గల సంపత్ వినాయక ఆలయంలో మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు కొండా రాంబాబు మంగళవారం తెలిపారు. వెయ్యి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రత్యేక అలంకరణలో విజయగణపతి



విజయగణపతి విగ్రహం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో గల విజయగణపతి ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

ఆదిత్యునికి పూజలు



ప్రభాకరరెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న మండవిల్లి రవి

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రభాకరరెడ్డి మంగళవారం దర్శించుకున్నారు.ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ఇప్పిలి రంజిత్ శర్మ ఆధ్వర్యంలో గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, జోగి మల్లెమ్మ, మైలపల్లి లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేత బలగ ప్రకాష్ తదితరులు ఆలయ విశిష్టతను వివరించి ఆదిత్యుని జ్ఞాపిక అందజేశారు.

మహానందీశ్వరునికి అభిషేకాలు



పూజలు అందుకుంటున్న మహానందీశ్వర విగ్రహం

శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వరస్వామి దేవాలయంలో ఉన్న పెద్ద నందీశ్వరునికి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో నందిశ్వరునికి క్షీరాభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై దృష్టిసారించాలి

• ఎంపీడీవో రమేష్‌నాయుడు

కాశీబుగ్గ: అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉండే చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ముందస్తుగా గుర్తించాలని పలాస ఎంపీడీవో రమేష్‌నాయుడు అన్నారు. కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలాస, వజ్రపుకొత్తూరు, పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలతో మంగళవారం నిర్వహించిన పోషణ మాసోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పోషకాహారం, నిరక్షరాస్యతలేని స్వాతంత్ర్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే అందరి లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ చిన్నారులకు సక్రమంగా చేరితే వారిలో ఆరోగ్యవృద్ధి పెరుగుతోందన్నారు. ఎక్కడైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఆయా కేంద్రాలపై నిఘా పెడతామన్నారు. వయసుకు తగిన లావు, ఎత్తు, బరువు పిల్లలు ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో జరుగుతున్నటువంటి అన్ని వివరాలు సచివాలయానికి తెలియజేసి నమోదు చేయించాలని కోరారు. ఈనెల 30 నుంచి మండల పరిధిలో ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.శార్వాణి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని, సంపూర్ణ పోషణ యాప్‌లో వర్క్ అప్‌లోడ్ చేయాలని సూచించారు. యూనిఫాం అందరూ ధరించాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు పింఛన్‌లు అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

• వైఎస్సార్‌సీపీ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వ హయాంలోనే అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు స్పష్టం చేశారు. శ్రీకాకుళం మండలంలోని పెదపాడు సచివాలయం 1, 2 పరిధిలో 14 మందికి నూతనంగా మంజూరైన పింఛన్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల సభ్యులు చేతుల్లోనే పింఛన్‌లు, రేషన్ కార్డులు ఉండేవని, ప్రస్తుతం ఆ పరిస్థితి మారిపోయిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత కులమతాలకు అతీతంగా, పార్టీ, జెండాలకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఏ పథకంలో కుడా మధ్యవర్తిత్వతనం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఇంటికే గ్రామ, వార్డు వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రుప్ప అప్పలసూరి, నక్క దేవానంద్, దశరథ, రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను ప్రోత్సహించాలి



కార్యకర్త లక్ష్మణను సన్మానిస్తున్న నాయకులు

రణస్థలం: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి పనిచేసే ప్రతి కార్యకర్తను మరింతగా ప్రోత్సహించాలని.. అదే సీఎం జగన్ సిద్ధాంతమని పార్టీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం అన్నారు. బంటుపల్లి, కోష్ట, పిసిని, చిల్లపేటరాజాం, మరువాడ, కొవ్వాడ గ్రామ సచివాలయ పరిధిలోని గృహసారథులు, వలంటీర్లతో వైఎస్సార్ బీమాపై మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైఎస్సార్ బీమా నమోదును శతశాతం పూర్తి చేసిన పల్లె లక్ష్మణరావు, కరిమజ్జి రమణలను ఈ సందర్భంగా సన్మానించారు. నాయకులు చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, పైడి శ్రీనివాసరావు ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



కబడ్డీలో తలపడుతున్న బాలికలు



క్రీడా పాటీలను ప్రారంభిస్తున్న హెచ్‌ఎం జయలక్ష్మి

జి.సిగడాం: క్రీడా ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు సంతవురిటి జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. అండర్–14, అండర్–17 విభాగాల్లో బాలబాలికలకు ఖోఖో, వాల్‌బాల్, కబడ్డీ తదితర పోటీలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు టి.జయలక్ష్మి పోటీలను ప్రారంభించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పీడీలు బలివాడ యుగంధర్, జయగిరి రాహుల్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతగా పాలకొండ



ఫైనల్స్‌లో గెలుపొందిన ఆనందంలో పాలకొండ పీఆర్ బృంధం

శ్రీకాకుళం న్యూకాలనీ: పంచాయతీరాజ్ ఇంజినీర్స్, ఉద్యోగుల క్రికెట్ టోర్నీ ముగిసింది. ఈ నెల 15న ఇంజనీర్స్ డేను పురస్కరించుకుని పంచాయతీరాజ్ ఇంజనీర్లు, ఉద్యోగులలో నూతనోత్సాహాన్ని నింపేందుకు ఈ పోటీలు నిర్వహించారు. చిలకపాలెం లోని శ్రీ శివానీ ఇంజనీరింగ్ కాలేజ్ మైదానం వేదికగా తొలుత బ్యాటింగ్ చేసిన పలాస నిర్ణీత 16 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేసింది. అనంతరంబ్యాటింగ్ ప్రారంభించిన పాలకొండ 11.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఫైనల్ మ్యాచ్‌కు పంచాయతీరాజ్ ఎస్ఈ వీఎస్ఎన్ మూర్తి, ఈఈ గిరిధర్, డీఈఈ రామకృష్ణ తదితరులు హాజరై ఉద్యోగులను ప్రోత్సహించారు. ఈ నెల 15న ఇంజనీర్స్ డే సందర్భంగా ఉన్నతాధికారుల చేతులమీదుగా బహుమతులు అందజేయనున్నట్టు ఎస్ఈ చెప్పారు.